570) దేశాక్షి/కాంభోజి

ప|| యేడనున్నదో యీతరుణి| చూడక చూచిన చూపులలోన||

చ|| మేతల మరిగిన మీల పిల్లలకు| నింతల నేరిపె యీతరుణి|
కాంతాళించిన కన్నులనీళ్ళ| చెంతల నిండిన చెరువులతోడ||

****************************************************************************************



****************************************************************************************

చ|| ముత్తెపు నవ్వుల మురిపెంబువ్వుల| యెత్తులేకట్టి యీతరుణి|
లత్తిక మోవికి లంచముగాపై| మెత్తిన దంతపు మెరగులలోన||

చ|| పసని చీకట్ల పలుమరుంద్రవ్వి| యిసుక పాతరవలె యీతరుణి|
కసిగాట్ల వేంకటపతి కౌంగిట| రసములొలుక నేరము లెన్నుచును||